


# నవభూమి

## వరంగల్

అనుబంధం

12 ఏప్రిల్,2025 శనివారం పేజిలు:8

www.epaper.navabhoomi.in


# గందరగోళం జాబ్ మేళా

- తొక్కిసలాటలో ముగ్గురు యువతులకు గాయాలు
- అంచనా వేయడం, ఏర్పాట్లలో అధికారులు విఫలం
- కనీస వసతులు లేక ఎండ వేడిమికి విలవిల్లాడిన నిరుద్యోగులు

**వరంగల్-నవభూమిబ్యూరో**

టాస్క్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాబ్‌మేళా గందరగోళంగా మారింది. ఏర్పాట్లు చేయడంలో అధికారుల నిర్ల క్ష్యం కారణంగా తోపులాటకు దారితీసింది. శుక్రవారం వరంగల్ రైల్వేస్టేషన్ గూడ్స్‌షెడ్ జంక్షన్‌లోని ఎంకే నాయ డు హోటల్స్ అండ్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన జాబ్‌మేళాకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత హాజరైంది. సుమారు 6వేల ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ప్రచారం చేయడంతో యు వత ఎక్కువ సంఖ్యలో హాజరుకాగా, హోటల్ ఆవరణ కిక్కిరిసిపోయింది.

మంత్రులు కొండా సురేఖ, సీతక్క ఆలస్యంగా రావడం, కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రసంగాలు పూర్తయ్యే వరకు నిరుద్యోగులను లోనికి అనుమతించకపోవడంతో హోటల్ ఆవరణ పూర్తిగా నిండిపోయింది. మంత్రులు తమ ప్రసంగాన్ని ముగించుకొని వెళ్లిపోయాక నిరుద్యోగులను లోనికి అనుమతించడం తో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో హోటల్ ముఖద్వారం వద్ద ఏర్పాటు చే సిన భారీ అద్దాలు పగిలిపోయి ముగ్గురు యువ తు లకు గాయాలయ్యాయి. దీంతో నిరుద్యోగులు భయభ్రాంతులకు గురై హాహాకారాలు చేశారు. పోలీసులు వారిని నిలువరించి గాయాలపాలైన యువతులను స్థానిక హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు.

**ఏర్పాట్లులో అధికారులు విఫలం**

మెగా జాబ్‌మేళాకు ఏర్పాట్లు చేయడంలో కార్పొరేషన్ అధికారులు విఫలయ్యారు. సుమారు 60 కంపెనీలు పా ల్గొంటాయని, 6వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా మని స్వయంగా మంత్రి కొండా సురేఖ ప్రచారం చేయడంతో సుమారు 10వేల మందికి పైగా హాజరయ్యారు. రిజిస్టర్ చేసుకున్న నిరుద్యోగుల సంఖ్యను చూసైనా ముందస్తు ఏర్పాట్లు చేయలేదు. హోటల్ ఆవరణ ఇరుకు గా ఉండడం, భారీస్థాయిలో నిరుద్యోగులు హాజరు కావ డం, మంత్రులు వెళ్లిపోయే వరకు వారిని లోపలికి అనుమతించకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఎండ తీవ్రతకు చాలా మంది డీహైడ్రేషన్‌కు గురయ్యారు. కనీసం తా గునీటి వసతి ఏర్పాటు చేయకపోవడంపై మండిపడ్డారు.

**అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి : మంత్రులు కొండా సురేఖ, సీతక్క**

ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని జీవితంలో ముం దుకు సాగడం అలవాటు చేసుకోవాలని మంత్రులు కొండా సురేఖ, సీతక్క యువతకు సూచించారు. శనివారం టాస్క్ ఆధ్వర్యంలోని జాబ్‌మేళాను ప్రారంభించారు. ముందుగా ప్రభుత్వ నర్సింగ్ ఉద్యోగాలకు ఎంపికైన 17మందికి మంత్రులు, కలెక్టర్‌తో కలిసి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ రానున్న రోజుల్లో దశలవారీగా 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఉపాధి కల్పనలో తెలంగాణను అగ్రగామిగా నిలుపుతామని చెప్పారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో ప్రతి జిల్లాలో జాబ్‌మేళాలు నిర్వహిస్తామన్నారు. త్వరలో 14వేల అంగన్‌వాడీ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. వివిధ శాఖల్లో ఖాళీ పోస్టుల వివరాలను సేకరించామని త్వరలో వాటిని భర్తీ చేస్తామన్నారు. మామునూరు విమానాశ్రయ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. తద్వారా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారద, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, టాస్క్ సీఈవో రెడ్డి, అదనపు కమిషనర్ జోనా, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్‌డీవో కౌసల్య, సీఎంహెచ్‌వో రా జారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి పాల్గొన్నారు.



# భగభగలు సెగ సెగలు

- ఎండ వేడికి జనం విలవిల..బయటికి రాని జనం
- ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద మాడిపోతున్న వాహనదారులు
- సన్ షేడ్ గ్రీన్ నెట్ ఏర్పాటుపై బల్దియా దృష్టి ఏదీ?

**వరంగల్-నవభూమిబ్యూరో:** భానుడి భగభగతో జనం విలవిల్లాడుతున్నారు. ఉదయం 10 గంటల నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. మొన్నటివరకు సాధారణ పరిస్థితి ఉండగా శుక్రవారం పగటి ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు చేరింది. మధ్యాహ్నం వేళ ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉండడంతో రహదారులపై వెళ్లే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి.

ఎండ నుంచి ఉపశమనం కోసం బల్దియా రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో నగరవాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. గ్రేటర్ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటుచేసినా అవి నామమాత్రంగా ఉన్నాయి. చాలాచోట్ల నీళ్లు పోసేందుకు మనుషులను నియమించలేదు. తడకల షెడ్ వేసి, బ్యానర్ మాత్రం కట్టారు. దాహం తీర్చే చలివేంద్రాలు కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా నగరంలో వీలైనన్ని ఎక్కువ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి.

ఎండాకాలం వచ్చిందంటే ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనదారులకు అగ్ని పరీక్ష తప్పడం లేదు. వేడి నుంచి ఉపశమనం కోసం నగరంలోని సిగ్నల్ పాయింట్స్ వద్ద సన్ షేడ్ గ్రీన్ నెట్ ఏర్పాటు చేయాల్సిన బల్దియా అధికారులు అలాంటి ఏర్పాట్లేవీ చేయడం లేదు. దీని వల్ల మిట్ట మధ్యాహ్నం ఎండకు మాడిపోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిగ్నల్ పాయింట్ల వద్ద 60 నుంచి 120 సెకన్ల వరకు ఆగాల్సి వస్తోందని ఆ సమయంలో చల్లదనం కోసం నెట్ వేయాలని ఎండ వేడి నుంచి తప్పించాలని కోరుతున్నారు. ఇప్పటికే పలు ప్రధాన నగరాల్లో గ్రీన్ నెట్ ఏర్పాటు చేయగా వరంగల్‌లో కూడా గతంలో వలె ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ల వద్ద గ్రీన్ నెట్లు అమర్చే విషయమై దృష్టి సారించాలని నగరవాసులు కోరుతున్నారు.

**వడదెబ్బతో తాపీమేస్త్రి మృతి**

ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురై ఓ తాపీమేస్త్రి మృతి చెందా డు. ఈ ఘటన హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. ఎస్సై అశోక్ కథనం ప్రకారం.. హనుమకొండ పోచమ్మకుంట సగరవీధికి చెందిన వేముల మల్లేశం(46) దామెరకు చెందిన గిద్దెలూరి కొమురు భవన నిర్మాణ పనుల కోసం గురువారం వెళ్లాడు. భవనంపై పని చేస్తుండగా వడదెబ్బ తగలడంతో స్థానికులు వరంగల్‌లోని ఓ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మల్లేశం భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.



## జిల్లా సీపివో డిప్యూటి డైరెక్టర్గా కోట్యా నాయక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 11-** జిల్లా సీపివో డిప్యూటి డైరెక్టర్గా నూతన బాధ్యతలను స్వీకరించడం జరిగిందనీ పి.చిన్నకోట్యా నాయక్ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ,ఇంతకు ముందు కొమూరం భీమ్ జిల్లాలోనీ సీపివో కార్యాలయంలో ఏడీగా విధులను నిర్వ హించినట్లు తెలిపారు. తనకు ప్రభుత్వం పదోన్నతితో జనగామ జిల్లాలో డిప్యూటి డైరెక్టర్గా ఆదేశాలతో ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఇక్కడ ఇన్చార్జి సీపీవోగా విధులను నిర్వ హిస్తున్న ఆకారపు. పాపయ్య నుంచి డిప్యూటి డైరెక్టర్గా నూతన బాధ్యతలను స్వీకరించడం జరిగిందనీ తెలిపారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి ఏప్రిల్ 11 (నవభూమి):** రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు దొమ్మటి వెంకటేష్ సోదరి శ్వేత – వినయ్ కుమార్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన. రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## మహబూబాబాద్‌లో ప్రాజెక్ట్ వాణి శిక్షణ కార్యక్రమం

**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 11, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వ సహకారంతో కార్యా ప్రాజెక్ట్ సన్మతి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాజెక్ట్ వాణి శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ జయశ్రీ మాట్లాడుతూ, ప్రాజెక్ట్ వాణి కృత్రిమ మేధస్సు (ఎ ఐ) అభివృద్ధికి ఉద్దేశించిన ఆడియో కలెక్షన్ ప్రాజెక్ట్ అని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను బెంగళూరులోని ఐఏఎస్ఈ సంస్థ నిర్వహిస్తోందని, గూగుల్ సహకారం అందిస్తోందని వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ సెక్రటేరియట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ విభాగం నుంచి కిరణ్, ఆనంద్, కార్యా సంస్థ నుంచి ప్రతినిధి హరి ప్రకాష్ పాల్గొని, 50 మంది కోఆర్డినేటర్లకు శిక్షణ అందించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పనిచేసే వారు మొబైల్ ఫోన్ ఉపయోగించి సంపాదన అవకాశం పొందవచ్చని జయశ్రీ తెలిపారు కార్యక్రమంలో నలిని నారాయణ, డీపీఎం, ఈ-జిల్లా మేనేజర్ ప్రశాంత్, ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ గణేష్ పాల్గొన్నారు

## 27న వరంగల్ సభను జయప్రదం చేయండి

**భద్రాచలం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భద్రాచలం నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా దండుకట్టాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. పార్టీ పాతికేళ్ల సభ కనీవినీ ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ ఇంచార్జ్ మానె రామకృష్ణ అద్యక్షతన స్థానిక రెడ్డి సత్రంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర.వరంగల్ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు. మీరంతా కష్టపడి గెలిపిస్తే. ఇక్కడి ఎమ్మెల్యే మిమ్మల్ని, పార్టీని ద్రోహం చేసి వెళ్లిపోయారు.

# రాజ్యాంగ పరిరక్షణ కొరకే కాంగ్రెస్ పాదయాత్రలు

- కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి
- గ్రామాల్లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్



**కాటారం,ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని గంగారం,విలాసాగర్ గ్రామాలలో ఏఐసీసీ,టీపీసిసి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని గ్రామాల్లో పాద యాత్ర నిర్వహించారు.గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు.ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రత ను కాపాడుకునేందుకే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా, సమానత్వం హక్కులను కాపాడుకుంటూ, మహాత్మాగాంధీ శాంతి,అహింస,సిద్ధాంతాలను పాటిస్తూ,అంబేద్కర్ చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,ఎస్సీ సెల్ నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఐలమ్మ మార్కెట్ చైర్మెన్

- పాలకుర్తి చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 11-** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి ఆదేశాల మేరకు.. జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామంలో పాలకుర్తి చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్బంగా చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ మాట్లాడుతూ. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కృషి చేస్తుందని,ధాన్యం కొనుగోల్లలో అవకతవకలు లేకుండా చూడాలని,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మీ ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి మోసపోపోద్దని,వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా అధికారులు త్వరగా ధాన్యాన్ని కొనుగోల్లను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి, మాజీ దేవస్థానం చైర్మన్ కృష్ణమూర్తి,



మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, తొర్రుర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గొనె మైసిరెడ్డి, ఐలమ్మ మార్కెట్ డైరెక్టర్ పసులాది చిన్న యాకయ్య, బీసీ సెల్ అధ్యక్షులు బైకని ఐలేష్,ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, మండల కాంగ్రేస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్,రమేష్ నాయక్, మహిళ నాయకురాలు బండిపెల్లి మణెమ్మ, శాతపురం గ్రామ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలూరి యాకన్న,లోనే శ్రీనివాస్,తోడేటి చిన్న యాదయ్య,ఐలేని సంపత్,రావుల భాస్కర్,బొట్టు శ్రీధర్, మల్యాల లక్ష్మణ్, శివ రామకృష్ణ, గ్రామస్థులు బీరెల్లి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రైతుసంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



**పాలకుర్తి-నవభూమి:** చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్. ప్రభుత్వ మద్దతు ధర 2300/- ఏ గ్రేడ్ రకానికి, 2320 ధరతో పాటు, సన్న రకానికి వడ్లకు 500/- రూపాయల బోనస్. రైతులు పండించిన చివరి గింజవరకు కొనుగోలు చేస్తాం. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని,జాన్సీరెడ్డి ల ఆదేశాల మేరకు.. జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్,వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ...రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కృషి చేస్తుంది. ధాన్యం కొనుగోలుల్లో అవకతవకలు లేకుండా చూడాలని,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మీ ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి మోసపోదని హితువు పలికారు, వాతావరణంలో వస్తున్న మార్పుల - దృష్ట్యా, అధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని - సూచించారు. రైతులకు ధాన్య కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ,మండల కాంగ్రేస్ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, పీఏసిఎస్ చైర్మన్ మైస్ రెడ్డి మాజీ దేవస్థానం చైర్మన్ కృష్ణమూర్తి మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్,మార్కెట్ డైరెక్టర్ గోనే అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ సోమన్న,మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి బుచ్చమ్మ సత్తిరెడ్డి,మాజీ చైర్మన్ కూస భాస్కర్ రెడ్డి ల్,పాలకుర్తి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, డైరెక్టర్ పులి ప్రభాకర్, బీసీ సెల్ అధ్యక్షులు బైకని ఐలేష్,మార్కెట్ డైరెక్టర్ బానోతు రమేష్,మహిళ అధ్యక్షురాలు మనమ్మ ,హై స్కూల్ చైర్మన్ గాదరి ప్రమీల,ముసుకు జనార్ధన్,దామెర సోమన్న, అనుముల కుమార్,రమేష్ ,ఎల్లయ్య,లొంక భీమయ్య,యాదయ్య,కొడిశాల బాబు,గాదరి అశోక్,గాదరి ఐలయ్య, బిర్రు వెంకటేశ్వర్లు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతీ రావు పూలే జయంతి వేడుకలు



**కాటారం,ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి,దళిత బహుజనుల హక్కుల కోసం పోరాడిన త్యాగ శీలి మహాత్మా జ్యోతీ రావు పూలే 198 వ జయంతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి,జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య,మానవ హక్కుల వేదిక జిల్లా ఇంచార్జ్ కర్ణాటకపు సమ్మయ్య లు పాల్గొని మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు విద్య నందించడానికి,తన భార్యను మొదటి పంతులమ్మ గా నియమించిన మహా సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతీ రావు పూలే అని పొగిడారు.అదే విధంగా మతోన్మాద సంస్కృతికి వ్యతిరేకంగా బిసి,ఎస్సీ దళిత బహుజనుల ను చైతన్యం చేసి ప్రజలందరికి సమాన హక్కులు కల్పించాలని పోరాడిన త్యాగ శీలి మహాత్మా జ్యోతీ రావు పూలే అని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు ఏర్పడినప్పటికీ, ఇప్పటికీ కూడా మనువాద పరిపాలన కొనసాగు తుందని,ప్రజల హక్కులను కాల రాస్తూ,దళిత బహుజనులను అంటరానితనాన్ని మన ప్రభుత్వాలు అమలు చేస్తూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి ప్రతీ ఒకరికి విద్య అందాలంటే కార్పొరేట్ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి,జిల్లా కమిటీ సభ్యులు దారకొండ శంకర్,జిల్లా కమిటీ సభ్యులు బూడిద లావణ్య, ఎడ్ల పుష్ప,మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా సభ్యులు చంద్రగిరి శంకర్, రైతు స్వరాజ్య వేదిక జయశంకర్ జిల్లా కో కన్వీనర్ చల్లగురుగుల సంజీవ్,సభ్యులు యాస నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# భూ సేకరణ ప్రదేశాలను సందర్శించిన అదనపు కలెక్టర్



**కాటారం,ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని గుమ్మల్లపల్లి,గూడూరు గ్రామాలలో శుక్రవారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ లో బాగంగా భూ సేకరణ సరళి ప్రదేశాలను మండల అధికారులతో కలిసి సందర్శించారు.భూ సేకరణ సర్వే ప్రక్రియ క్లుప్తంగా విచారణ చేపట్టి,త్వరితగతిన భూ సేకరణ సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్య క్రమంలో కాటారం తహసీల్దార్ నాగరాజు,ఏడీ, సర్వే సిబ్బంది,నీటి పారుదల ఇంజనీర్లు,ఎస్డిసి సిబ్బంది,గిర్ధావర్,ఎంఈఐఎల్ సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దీన జనోద్ధారకుడు మహాత్మ జ్యోతిరావు పూలే

**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 11 :** దీన జనోద్ధారకుడు మహాత్మా జ్యోతిరావు పూలే198 జయంతి వేడుకలను సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సృజన సాహితీ సమాఖ్య నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, బొల్లేపల్లి మధుసూదన్ రాజులు మాట్లాడుతూ ఆనాటి సామాజిక పరిస్థితుల్లో సాంఘిక విలువేతకు గురైన దళిత సామాజిక వర్గానికి, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి ఏప్రిల్ 11 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హైదరాబాద్‌లోని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ని నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని రాయపర్తి మండలం కొడకండ్ల మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాభివృద్ధిపై, ప్రజల మౌలిక అవసరాలపై, గ్రామ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై ఎమ్మెల్యేకి, ఇంచార్జ్‌కి తెలియజేశారు. ఎమ్మెల్యే సమస్యలు విన్నారు మరియు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకులకు దిశానిర్దేశం చేస్తూ, పార్టీ బలోపేతానికి పటిష్టమైన సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. యువజన నాయకుల ఉత్సాహం, కార్యకర్తల నిబద్ధతను అభినందించారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి కలిసిన వారిలో



రాయపర్తి మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, ఎండి రియాజ్, ఎండి ఫెరోజ్, బక్కతట్ల రాజశేఖర్, మచ్చ సచిన్, ఉన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

## ■ వేడుకల్లో పాల్గొన్న -కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి ఏప్రిల్ 11( నవభూమి):** రాయపర్తి మండలం,కోలన్ పల్లి గ్రామంలో సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే వ జయంతి వేడుకల్లోలి భాగంగా మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సేవలను స్మరించుకొని ఘనంగా జన్మదిన వేడుకలనూ నిర్వహించిన కార్యక్రమం. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరు మహనీయుడికి నివాళులర్పించి,దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాటాడుతూ మహనీయుని ఆశాయలను కొనసాగిస్తాం అని,పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు, ఆ మహానీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానని చెప్పారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు,



సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు,పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల అక్రమ రవాణా నిర్మూలనలో డ్రైవర్ల పాత్ర కీలకం

## ■ డా. నాగవాణి, ఎస్ఐ సునంద

**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 11,నవభూమి ప్రతినిధి:** బాలల అక్రమ రవాణా నిర్మూలనలో డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమని మహబూబాబాద్ జిల్లా షీ టీమ్స్ ఎస్ఐ సునంద, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి తెలిపారు. శుక్రవారం నాడు పట్టణంలోని ముదిరాజ్ భవన్‌లో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో, సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన మానవ అక్రమ రవాణా నిర్మూలనలో డ్రైవర్ల పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు పిల్లల పట్ల అనేక రకాల అఘాయిత్యాలు జరుగుతున్నాయని, వారు శారీరక, మానసిక హింసకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో తగిన సంరక్షణ చర్యలు లేకపోతే పిల్లలు అక్రమ రవాణాకు గురయ్యే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ తరహా అక్రమ రవాణా దారులు తరచుగా ప్రైవేట్ వాహనాలను ఉపయోగిస్తున్నందున డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు, పిల్లలను అనుమానాస్పదంగా తరలిస్తున్న దృశ్యాలు గమనిస్తే వెంటనే పోలీసు ఎమర్జెన్సీ నంబర్ 100 లేదా చైల్డ్ లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ ఎస్ఐ సునంద మాట్లాడుతూ, మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కొంతమంది డ్రైవర్లు మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల నేరాలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. డ్రైవర్లు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రయాణికులలో ఉన్న మహిళలు, పిల్లలు మీపై నమ్మకంతో ప్రయాణిస్తున్నారని, వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే మీ బాధ్యత అని పేర్కొన్నారు. బాలలపై ఎటువంటి వేధింపులు గమనించినా షీ టీమ్స్ నంబర్ 8712656935, డయల్ 100 లేదా చైల్డ్ లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసులు ఎల్లప్పుడూ బాధితులకు సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ డేవిడ్, ఎఫ్ఎంఎం ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్లు శిరీష, సమరారెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షుడు వీరన్న, పోలీసు సిబ్బంది సుప్రజ, అరుణ, పార్వతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 60 మంది డ్రైవర్లు ఈ సదస్సులో పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబు మీ రాక ఎప్పుడు..?

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు



మహాముత్తారం ఏప్రిల్ 11 నవభూమి: మహాముత్తారం మండలం యామన్పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంథని నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మహాముత్తారం మండలానికి రాక సంవత్సరం దాటిందని ఎందుకు రావడం లేదో తెలియజేయాలన్నారు. మంత్రిగారు మండలంలో అధికారిక పర్యటన చేయక 16 నెలలు అవుతుందన్నారు. ఎక్కడి అభివృద్ధి పనులు అక్కడే నిలిచిపోయాయన్నారు. మండలంలోని వివిధ గ్రామాల చెరువులు ఎండిపోతున్నాయని, చిన్న కాళేశ్వరం నీళ్లను అందిస్తానని పైపులు చాపి ఏళ్లు గడిచినా చుక్క నీరు అందించలేదన్నారు. రైతులకు నీళ్లు అందించలేక సరైన సమయంలో రైతు భరోసా ఇవ్వక రైతులను నానా రకాలుగా ఇబ్బంది పెడుతున్నారన్నారు. రైతు రుణమాఫీ సక్రమంగా చేయలేదన్నారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తానని తులం బంగారం ఇవ్వక ప్రజలను మోసం చేశారన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మండలంలో ఏ ఒక్క అధికారిక కార్యక్రమానికి రావడం లేదన్నారు. మంత్రి హయాంలో మహాముత్తారం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొబ్బిలి వెంకన్న మంత్రిని కోరారు.

# గావ్ ఛలో,బస్తి ఛలో కార్యక్రమంలో పాల్గొన్న లేగా రాంమోహన్ రెడ్డి

### పాలకుర్తి ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి

పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 11- భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా.. భాజపా జిల్లా పార్టీ పిలుపుమేరకు.. జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో గావ్ ఛలో,బస్తీ ఛలో కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఇంచార్జి పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్ ఆధ్వర్యంలో..శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా. పాలకుర్తి పట్టణంలో పురాతనమైన శివాలయములో పూజలు నిర్వహించి,ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం. ప్రధాని నరేంద్ర మోదీ కరోనా కాలం నుంచి నేటివరకు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం పేరుతో ఐదు కేజీల బియ్యం ఒక్కరికి చొప్పున పంపిణీ చేస్తున్న సందర్భంగా రేషన్ షాపులకు మోడీ గారి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వ గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధుల కేటాయింపుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, పాలకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాజీవ్ యువ వికాసం అర్హులైన పేద, ప్రజలకే అందేలాగా చూడాలని ఎంపీడీవోని కలిసి తెలియజేశారు. రైతుల సమస్యలనుపరిష్కారం చేసేలా చూడాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గారిని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధులు చింత సృజన్ కడుదుల నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు, కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్,వన్ నేషన్, వన్ ఎలక్షన్ కన్వీనర్, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, వినయ్, మహేష్ పాల్గొన్నారు

# సెలవు దినాలలో దరఖాస్తులు స్వీకరించబడును - ఎంపీడీవో శ్రీనివాసరావు



మహాముత్తారం ఏప్రిల్ 11 నవభూమి: మహాముత్తారం మండలంలో తేది:12,13,14 మూడు రోజులు ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు అట్టి దరఖాస్తులను ఎంపీడీఓ కార్యాలయంలో ఇవ్వాలని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఇట్టి దరఖాస్తులను ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు స్వీకరించబడునని ఆయన తెలిపారు.

# పాలకుర్తి ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం చేసిన న్యూస్ ఛానల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### ■ పాలకుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీశ్ గౌడ్



పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 11- జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో న్యూస్ ఛానల్ ద్వారా, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝన్సీ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు చేస్తు పాలకుర్తి ప్రజలను, కాంగ్రెస్ పార్టీ నాయకులను, అయోమయాలకు గురిచేస్తూ సమాజంలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్న సదరు న్యూస్ ఛానల్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో.. పోలీసు స్టేషన్ లో కేస్ శుక్రవారం నమోదు చేశారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కుటుంబంలో లేని కలహాలను సృష్టిస్తూ అసత్య ప్రచారాలను ప్రచారం చేస్తున్న న్యూస్ ఛానల్ పై ఛానల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, శుక్రవారం పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో.. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్,పాలకుర్తి మండల యువజన నాయకులు పాలకుర్తి పోలీస్ స్టేషన్లో ఎస్ఐకి పిటిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కమ్మగాని మహేష్,మండల యువజన నాయకులు బత్తిని అశోక్,కామారపు సునీల్,కమ్మగాని శ్రవణ్, గద్దం బాబు,మహేందర్,గాదపాక శ్రీధర్, అనిల్,ఎండీ గౌస్,గాయల సాయికుమార్, ముకేష్ గౌడ్, శేకర్,జంపాల కృష్ణ,యశ్వంత్, శివ, ఈర్ల శ్రీకాంత్,కుమార్ వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### ■ కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళి





మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 11, నవభూమి ప్రతినిధి: శుక్రవారం స్థానిక ఎన్.టీ.ఆర్. స్టేడియంలో ఉదయం 6:30 గంటలకు కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి వేడుకలు నామిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు, బలహీన, నిమ్న వర్గాల కోసం అనేక సేవలు చేసిన గొప్ప వ్యక్తిత్వం అని అన్నారు. ఆయన తన 'గులాంగిరి' పుస్తకం ద్వారా ఆధిపత్య కుల వ్యవస్థను సవాలు చేసి, సామాజిక, ఆర్థిక సమానత్వం మరియు స్త్రీ విద్య కోసం అవిశ్రాంతంగా పోరాడారని కొనియాడారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం సత్యశోధక సమాజాన్ని స్థాపించిన పూలే, విద్య ద్వారానే అసమానతలు తొలగిపోతాయని గట్టిగా నమ్మి, స్త్రీల కోసం అనేక పాఠశాలలు స్థాపించి, తన సతీమణి సావిత్రిబాయి ద్వారా విద్యాబోధన చేయించిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన జీవితాన్ని అర్థం చేసుకుని, ఆయన కోరుకున్న సమాన సమాజాన్ని నిర్మించేందుకు ఆయన రచనలను అధ్యయనం చేయాలని, ఆయనకు భారతరత్న బిరుదు ప్రదానం చేసి గౌరవించాలని ఈ సందర్భంగా కోరారు.

ముఖ్య సలహాదారు మైస శ్రీనివాసులు మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే చేసిన పోరాటాలు, సిద్ధాంతాలకు పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినప్పుడే ప్రభుత్వాలు వాటిని గుర్తిస్తాయని, ఆ సిద్ధాంతాలకు విలువ ఇస్తాయని అన్నారు. పూలే ఆశయాలకు సంబంధించిన పుస్తకాలను అధ్యయనం చేసి, వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, ప్రచార కార్యదర్శి రాచకొండ ఉపేందర్, నరసింహారావు, హత్యానాయక్, నాగేశ్వరరావు, పెద్ది వెంకన్న, మద్దెల్ల రాజన్న, కిషన్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పాశం మల్లారెడ్డి, డోలి జగదీష్, నల్లు దేవేందర్ రెడ్డి, దామోదర్, సంద వెంకన్న, పరమాత్మ చారి, మణి ప్రసన్న, వాసం నాగేశ్వరరావు, భిక్షం, ప్రభాకర్, లస్కర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా నిర్వాహకులు సంకల్పించారు

# చిన్ననాటి గురువు బొంపెల్లి రంగా రావు పార్థివ దేహానికి ఎమ్మెల్యే నివాళి

### ■ మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్11- వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బొంపెల్లి రంగారావు మరణించగా వారి పార్థివ దేహానికి మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు..చిన్నప్పుడు విద్యా బుద్ధులు నేర్పి ఇంతఎత్తుకు ఎదగ దానికి సహకరించిన చిన్ననాటి గురువును కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**బిజెపి మంగపేట మండల అధ్యక్షుడు రావుల జానకిరావు**



**మంగపేట, ఏప్రిల్ 11(నవభూమి):** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలి అని బిజెపి మంగపేట మండల అధ్యక్షుడు రావుల జానకిరావు అన్నారు. మండల కేంద్రంలో బిజెపి క్రియాశిల సభ్యుల సమ్మేళనం శుక్రవారం బిజెపి మండల అధ్యక్షులు రావుల జానకిరావు అధ్యక్షతన నిర్వహించారు. జానకి రావు మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 11.12 తేదీలలో చలో గావ్ అభియాన్ బస్తి ఛలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలని అన్నారు. అనంతరం 14న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ నాయకులు ప్రతి గ్రామం పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాలని కోరారు.గ్రామ కమిటీ అధ్యక్షులు. గుండారపు రోహిత్ కుమార్,బట్ట బాబురావు సీనియర్ నాయకుడు, బట్ట సతీష్.మండల ప్రచార కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు



**మంగపేట, ఏప్రిల్ 11(నవభూమి):** యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ పిలుపుమేరకు శుక్రవారం మంగపేట మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల గౌరవ అధ్యక్షులు భాను చందర్, యూత్ నాయకులు బాసరికారి నాగార్జున,ఎడ్ల నరేష్,గద్దల సాయి,మూగల చంటి, కప్ప ముకుందాం,బూర్గుల సతీష్,మెడిద సతీష్,కోడం శ్రీకాంత్,సునారి నాగేంద్రబాబు, నైనారపు రాజు,బందు రాము,గద్దల మురళి, పాల్గొన్నారు

# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**ములకలపల్లి ఏప్రిల్ 11 నవభూమి:** గత రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని ఒడ్డు రామవరం, వి.కే రామారం గ్రామాల ఉపాధి పని ప్రదేశాలను ఆయన సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కూలీలకు గత రెండు నెలలుగా బిల్లులు రాక అవస్థలు పడుతున్నారు పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు రోజు కూలి 500 రూపాయలు నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో టెంటు, మంచినీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు, పారా, గడ్డపార, కనీస మౌలిక సదుపాయాలు ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో పోరాటాల ఫలితంగా ఉపాధి చట్టం వచ్చిందని ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలని లేని పక్షంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉపాధి హామీ కూలీలను సమీకరించి ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

■ **వరంగల్,భువనగిరి పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి**















**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 11-** జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు దిశ కమిటీ చైర్మన్ కడియం కావ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ కో-కన్వీనర్ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు అన్నారు.శుక్రవారం, సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్,డీసీపీ రాజమహేంద్ర నాయక్, డీఆర్డీఏ వసంతలతో కలిసి మాజీఉపముఖ్యమంత్రి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ కో-కన్వీనర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ చైర్మన్ కడియం కావ్యల అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు.ముందుగా సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతిని పురస్కరించుకొని వారందరూ కలిసి జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వివిధశాఖల అభివృద్ధి పనులకు సంబంధించిన పలుఅంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించి,సమీక్షించారు.ఈసంద ర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ చైర్మన్ కడియం కావ్య మాట్లాడుతూ, గత రెండేళ్లుగా ఒక్కసారి కూడా దిశ సమావేశం నిర్వహించలేదని, ఇకపై నిరంతరం దిశసమావేశం ఉంటుందనీ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బాల సదన్ లో మహిళల పట్ల ప్రత్యేక పర్య వేక్షణతో పాటు రక్షణచర్యలు తీసుకోవాలని ఆన్నారు. ట్రాన్స్ జెండర్లకు వారానికి రెండు సార్లు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అలాగే ఏమైనా సమస్యలుంటే దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ కో-కన్వీనర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు వ ు రి ం త ్ గ ా కృషిచేయాలన్నారు. కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను ప్రతి మూడు మాసాలకు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతీయ రహదారుల రంగంలో పనులు వేగవంతమయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.తదనంతరం ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ,.కేంద్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రగృహనిర్మాణ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు వెంటనే ఇందిరమ్మఇళ్లను అందజేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు నాలాల మరమ్మతులపై చర్యలు చేపట్టాలని, అప్పుడే రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.అదే విధంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన ఉపాధి హామీ పథకం కింద 31 లక్షల 7 వేల పని దినాలను కూలీలకు కల్పించడం జరిగిందని, అలాగే రాష్ట్రంలో 4వ స్థానంలో ఉన్నామన్నారు. ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన పథకం కింద భూగర్భ జలాలను పెంపొందించే విధంగా వాటర్ షెడ్ పనులను చేపట్టామన్నారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల కింద పట్టణంలో 760 ఇళ్లకు, గ్రామీణంలో 3633ఇళ్లు మంజూరయ్యాయనితెలిపారు. ఈసమీక్ష సమావేశంలో ఆర్డీఓ గోపీరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంస్కర్త

■ **జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు**



**కాటారం,ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** మహాత్మా జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంస్కర్త ,మంచి రచయిత అని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి కొనియాడారు.మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కులవివక్ష అంటరానితనం పై పోరాటం చేసి వెనుక బడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్య అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు.పూలే భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి 1848లో బాలికల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు.అంతే కాకుండా 1873లో సత్య శోధక్ సమాజ్ అనే సామాజిక సంస్థను ప్రారంభించి కుల వివక్ష లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడడానికి ప్రజల్లో ఒక చైతన్యాన్ని తీసుకొచ్చారని తెలిపారు ఇలాంటి మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని కోరారు.జ్యోతి రావు పూలే చేసిన సేవలు ఎన లేనివని ఆయన బాటలో మనమందరం నడుద్దామని పిలుపు నిచ్చారు.ఆయనకు ఘన నివాళులు అర్పిద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వే ము నూరి ప్రభాకర్ రెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ప్రశాంత్ రెడ్డి,తిరుపతి రెడ్డి,నరేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గుడి కన్నా బడి గొప్పది: జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా టీపీటీఎఫ్ నివాళి



**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 11, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు మాట్లాడుతూ, జ్యోతిబాపూలే సత్యం, సమానత్వం సూత్రాల ఆధారంగా సత్యశోధక సమాజాన్ని స్థాపించి, బాలికల కోసం పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు ఏర్పాటు చేసిన మహనీయుడని కొనియాడారు. జ్యోతిబాపూలే తన భార్య సావిత్రిబాయిని ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది, గుడి కన్నా బడి గొప్పది అనే సందేశాన్ని సమాజానికి అందించారని, కుల వ్యవస్థను బానిసత్వంగా భావిస్తూ దానికి వ్యతిరేకంగా గులాంగిరి పుస్తకాన్ని రచించారని ఆయన తెలిపారు. అలాగే, బ్రాహ్మణులు లేకుండా కర్మకాండలు, వివాహాలు నిర్వహించిన ఆయన సామాజిక సంస్కరణలకు చేసిన కృషి అనన్యమన్నారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులకు బోధనతో పాటు సామాజిక అసమానతల కారణాలను వివరించి, వారిని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉందని శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల విద్యాధికారి రాందాస్, జెడ్.పీ.హెచ్.ఎస్ ఈదుల పూసపల్లి ప్రధానోపాధ్యాయులు పూజారి వీరయ్య, జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు చీకటి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్, రాచకొండ ఉపేందర్, సంగ శ్రీనివాస్, వివిధ మండలాల బాధ్యులు సరెడ్డి రామలింగారెడ్డి, మాలోత్ భావుసింగ్, సజ్జనం విద్యాసాగర్, బాబురావు, నాయకులు సరిరాం, సురేష్, ఎండి రఫీక్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతిబాపూలే ఆశయాలను నీడలా కాపాడుకుంటూ, విద్య ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావాలని ఈ సందర్భంగా నిర్వాహకులు సంకల్పించారు.

# యువజన గోపా జిల్లా అధ్యక్షుడిగా మందపురం సతీష్ గౌడ్



**స్టేషన్ ఘన్పూర్,నవభూమి ఏప్రిల్ 11** – యువజన గోపా (గౌడ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్అసోసియేషన్)సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జిల్లా నూతనఅధ్యక్షుడిగా మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన మందపురం సతీష్ గౌడ్ ను ఏకగ్రీవంగా నియమించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రం యువజన గోపా రాష్ట్ర అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్ గౌడ్ తెలిపారు. ఈనియామకం తక్షణమే అమలులోకి వస్తుందని, మందపురం సతీష్ గౌడ్ సంఘ నిర్ణయాలకు కట్టుబడి పని చేయాలని జిల్లావ్యాప్తంగా గౌడజాతిగొంతుక నిలుస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈసందర్భంగా యువజన గోపా జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మందపురం సతీష్ గౌడ్ మాట్లాడుతూ,గౌడకులస్తుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టేవరకు గౌడకులస్తులుఐక్యంగా ఉద్యమించాలన్నారు. తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్ గౌడ్కు ,రాష్ట్ర, జిల్లా,మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు.

# జాన్సన్ నాయక్ పర్యటన

**జన్నారం, నవభూమి :** మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి భుక్యా జాన్సన్ నాయక్ పర్యటించారు. కామన్ పల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త జాడి వెంకటేష్ ప్రమాదవశత్తు

# మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్







**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 11–** మహాత్మా జ్యోతిబా ఫూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా ఫూలే 199వ జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో మహాత్మా జ్యోతిబా ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సామాజిక ఉద్యమకారుడిగా కుల వివక్షతకు వ్యతిరేకంగా అన్ని వర్గాల సమానత్వానికి పాటుపడిన మహాత్మా జ్యోతిబా ఫూలే సేవలు నేటి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమానత్వం లేని కాలంలో సత్య శోధక్ సమాజ్ను ఏర్పాటు చేసి సమానత్వానికి ఎంతగానో కృషి చేశారనితెలిపారు. కుల వివక్షతకు వ్యతి రేకంగా పోరాడటమే కాకుండా, సంఘ సంస్కర్తగా సేవలందించారని, ఆయన చేసిన కృషి ఫలితంగానే సమాజంలో నేడు మార్పులు వచ్చాయన్నారు. ఆనాటి పరిస్థితులు, నేటి పరిస్థితులు వేరైనప్పటికీ, మహాత్మా జ్యోతిబా ఫూలే ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. మహాత్మా జ్యోతిబా ఫూలే చదువు ప్రాముఖ్యతను విస్తరింపజేశారని, ప్రత్యేకించి మహిళల విద్యకు కృషి చేశారని, సతీ సహగమనం వర్ణ వ్యవస్థ నిర్మూలనకు జీవితాన్ని త్యాగం చేశారని వెల్లడించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని నూతనంగా ప్రారంభించిందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తోందని తెలిపారు. ఈనెల 14వ (గడువు తేదీ) వరకు ఆసక్తి గల వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదే విధంగా పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో, అలాగే ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలో దర ఖాస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలను సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడారు. దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబా ఫూలే అని కొనియాడారు. అంతకుముందు సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలచే మహాత్మా జ్యోతిబా ఫూలే గొప్పతనాన్ని పాటల ద్వారా ఆహుతులకు తెలియజేశారు. ఈకార్య క్రమంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్, డీఎస్సీడీఓ విక్రమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కల్లు గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బార్నె వెంకట మల్లయ్య, జిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షులు వేముల బాలరాజ్, విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు నారోజు రామేశ్వర చారి, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జామ మల్లేష్, కురుమ సంఘ అధ్యక్షులు బాల్దే మల్లేశం, వడ్డెర సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి దుర్గయ్య, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు శివరాత్రి కుమార్, సంచార జాతుల జిల్లా అధ్యక్షులు కడారి రమేష్, కురుమ సంఘ పట్టణ కార్యదర్శి జూకంటి శ్రీశైలం, రజక సంఘ నాయకులు మామిడల రాజు, కురుమ సంఘ నాయకులు మంగ రామకృష్ణ, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏపీఎం





**స్టేషన్ ఘన్పూర్, నవభూమి ఏప్రిల్ 11** మండలంలోని ఇప్పగూడెం, శివుని పెల్లి, నమిలిగొండ, పామునూర్, తాటికొండ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలనుఏపీఎంకుమారస్వామి, ఏవో చంద్రన్ కుమార్తో కలస శు క్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులు దళారుల మాటలు నమ్మి,వారికి అమ్మి మోసపోవద్దని తెలిపారు. చివరి ధాన్యం గింజవరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మధ్య దళారిలకు ధాన్యాన్ని అమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సన్నధాన్యానికి 500 బోనసును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రారంభ కార్యక్రమంలో ఏపీఎం కుమారస్వామి,ఏవో చంద్రన్ కుమార్, ఏఈఓలు రేష్మ, ఈశ్వరి, ప్రతిభ, శ్రావణి, పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల యాకయ్య, గ్రామ పంచాయతీకార్యదర్శి సత్యనారాయణ, తాటికొండ శివాలయం చైర్మన్ బేతి రత్నాకర్ రెడ్డి, నాయకులు కత్తుల కట్టయ్య, మునగెల రమేష్,గొడిశాల యాదగిరి, రాజయ్య మహబూబ్ పాషా,కొండల్ రెడ్డి, మల్లారెడ్డి, కొంతం శ్రీనివాస్, పురమాని రజాక్ యాదవ్, పురమాని ఐలోని యాదవ్, కొడెపాక యాకయ్య,ఎడమ కట్టమల్లు, మారపాక వసంత్,పోలపల్లి సంపత్ రెడ్డి, యాదగిరి, వేణు మహిళా సంఘం సభ్యులు రజిని, స్రవంతి,శ్రీలక్ష్మి, యాకలక్ష్మి, ఉమ్మగోని సుమతి, మారపాక హైమ, అక్కినపల్లి సరిత, స్వప్న,లక్ష్మి, స్వరూప,యమున,రమ, వసంత, లావణ్య, మహేశ్వరి, కవిత, సువర్ణ, స్వరూప, ప్రీతి, మాధవి, సంధ్య, కళ, రాజా, అనిత,భాగ్యలక్ష్మి, ఉమా రాణి, విజయ దేవి తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో అఖిలభారత కిసాన్ సభ

**ఏర్రుపాలెం, నవభూమి, ఏప్రియల్ 11:** భారత రైతాంగ ఉద్యమంలో అఖిల భారత కిసాన సభ (ఏఐకేఎస్) ముఖ్య భూమిక పోషిస్తుందని రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య అన్నారు. మండల పరిధిలోని భీమవరంగ్రామ బోడే పూడి భవనంనందుశుక్రవారం జరిగిన కార్యక్రమంలో వీరయ్య మాట్లాడుతూ భారత రైతాంగ ఉద్యమంలోఅఖిలభారత కిసాన సభ(ఏఐకేఎస్) ముఖ్యభూమిక పోషిస్తుందని అన్నారు. సీపీఎం కార్యాలయంలో ఏఐకేఎస్ 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రైతుసంఘ పతాకాన్ని రైతుసంఘం జిల్లా నాయకులు గొల్లపూడి పెద్దకోటేశ్వరరావు ఆవిష్కరించ రు.రైతులుపండించిన పంటకుగిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడాన్ని వ్యతి రేకిస్తూ చేసిన పోరాటంలో వేలాది మంది రైతులు ప్రాణాలు కోల్పోయారన్నారు. మోడి ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేకచట్టాలపై,విధానాలపైదేశ వ్యాప్త%శీ% గా రైతాంగాన్ని సంఘటితం చేస్తూ రైతు సంఘంపోరాటంచేస్తుందన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు

## చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన అంగన్వాడీ టీచర్లు



**కాటారం,ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని అంకుశాపూర్ అంగన్వాడీ కేంద్రం లో అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహించారు. సూపర్వైజర్ శివ రాణి మాట్లాడుతూ తల్లులకు చిరు ధాన్యాలు గురించి తయారు చేసిన ఆహార పదార్థాల ప్రాముఖ్యత,పోషకాహార లోపం లేకుండా పౌష్టికాహారం తీసుకోవాలని తల్లులకు వివరించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం గర్భిణి మహిళలకు, సీమంతం నిర్వహించారు. అల్లీపూర్ అంగన్వాడి కేంద్రంలో చిరు దాన్యాల ఆవశ్యకత వాటిలో ఉండే పోషక పదార్థాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు చేతులు కడుక్కోవడం పరిశుభ్రత విషయాలపై బోధించారు. ఈ కార్య క్రమంలో సూపర్వైజర్ శివ రాణి అంగన్వాడి టీచర్లు ముసుకుల శ్రీలత రెడ్డి, షహేదా బేగం, శ్రీలత,ఆశాలు రెహమత్, సర్దార్,చిన్నారుల తల్లులు,గర్భిణీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్లను మర్యాద పూర్వకంగా కలసిన పి.చిన్న కోట్యా నాయక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్11-** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగిందనీ జిల్లా ముఖ్య ప్రణాళిక డిప్యూటి డైరెక్టర్ పి.చిన్న కోట్యా నాయక్ తెలిపారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ,అషిఫాభాధ్ కొమురశీ% భీమ్ జిల్లాలో ముఖ్య ప్రణాళిక కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్గా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జనగామ జిల్లాకు ముఖ్య ప్రణాళిక డిప్యూటి డైరెక్టర్గా ఆదేశాల ఉత్తర్వులను జారీచేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే జనగామ జిల్లాలో డిప్యూటి డైరెక్టర్గా నూతన బాధ్యతలను స్వీకరించే ముందుగా జిల్లా కలేక్టర్ రిజ్వాన్ భాషా షేక్ను మర్యాద పూర్వకంగా కలసి పుచ్చ గుచ్ఛాన్ని అంద జేస్తూ శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగిందన్నారు.

# మైలారంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కొత్తగూడెం ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** గురువారం సాయంత్రం సమయంలో గుర్తుతెలియని 65నుండి 70 ఏళ్ల మద్య వయసుగల ఒక గుర్తు తెలియని వ్యక్తి లక్ష్మీదేవి పల్లి మండలం మైలారం గ్రామం బస్సు షెల్టర్ వద్ద స్పృహ తప్పి పడిపోయాడు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రమే చనిపోయాడు డాక్టర్ వెల్లడించారు. సదరు గుర్తు తెలియని వ్యక్తి గత కొంతకాలం నుండి మైలారం పరిసర ప్రాంతాలలో బిక్షాటన చేసుకుంటూ బ్రతికేవాడని అతని యొక్క పూర్తి వివరాలు తెలియవని గ్రామస్తులు తెలియపరిచినారు. మృతదేహం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి లోని మార్చురిలో భద్రపరిచారు.

# నూతన తహసిల్దార్ను సన్మానించిన బీఆర్ఎస్ శ్రేణులు

## మాజీ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పాలకుర్తి మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 11-** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.నాగేశ్వర చారిని మాజీ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పాలకుర్తి మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కడుదుల కరుణాకర్ రెడ్డి, కటారి పాపారావు, భానోత్ మహేందర్ నాయక్,గుగ్గిళ్ల యాకయ్య, లాకావత్ వెంకట్ నాయక్, సురేష్ నాయక్, దొంతమల్ల గణేష్, ఎండి వహీద్, జీడి మనోహర్ కత్తుల యాకయ్య, రాజు మహమ్మద్, ఎడవెల్లి చిన్న రమేష్, ఎండి యాకూబ్, కారుపోతుల చిన్న వెంకన్న, కారుపోతుల పెద్ద వెంకన్న, కమ్మగాని వెంకటేశ్వర్లు, బానోత్ వెంకట్, పసుల వెంకటేష్, కొత్తోజ్ రామ్, కందుకూరి రాజేంద్ర చారి, దారావత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





**మహాముత్తారం ఏప్రిల్ 11 నవభూమి:** మహాముత్తారం మండలంలోని యామాన్పల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపులే 198 వ జయంతిని బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్ పిలుపు మేరకు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు మందల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేల సంవత్సరాలుగా ప్రజలను బానిసలుగా చేసి ఆధిపత్యం చెలాయిస్తున్న అగ్రవర్ణాల అరాచకాలను ఎదిరించి, సమాజ%శీ%లో అత్యధిక శాతంగా ఉన్న బలహీన వర్గాలు ఉన్నతంగా ఎదగాలని పోరాడిన వ్యక్తి అన్నారు. సామాజిక, ఆర్థిక అసమానతల ఉండగూడదని, అందరు చదువుకోవాలని, జ్ఞానవంతులుకావాలని, అందరి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిభ పూలే అన్నాడు. జ్యోతి బాపులే జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు యమన్పల్లి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పెన్నులు, బిస్కేట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవాలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు భీమ్ దీక్ష ఏప్రిల్ 14 వరకు చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పీటీసీ సభ్యులు మందల రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మార్క రాము గౌడ్, మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీ, మాజీ ఎంపీటీసీ శ్రీపతి సురేష్, మాజీ ఎంపీపీ మెంద వెంకటస్వామి, ఎండి అల్లావుద్దీన్, బొబ్బిలి వెంకన్న, బోడ రాజన్న, పంగ సంపత్, సీత రాజయ్య, సుధాకర్, పోచయ్య, దేవ్ సింగ్, జనార్దన్, జాడి రాజేష్, ఆవులా రాజేందర్, సోనారి సమ్మయ్య, మేకల లచ్చయ్య, బౌత్ సడవలి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావ్ పూలే

## తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు రాజమళ్ళ సుకుమార్



**మంగపేట,ఏప్రిల్ 11(నవభూమి):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావ్ పూలే అని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు రాజమళ్ళ సుకుమార్ అన్నారు. శుక్రవారం పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షను వ్యతిరేకించే పోరాటంలో సంఘర్షణ అనివార్యం. పూలే ఆలోచనలకు తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. సమాజంలోని ఉన్నత కులాల ప్రజలు, ఆయన ఉద్యమాన్ని తమ ఆధిపత్యానికి విరుద్ధంగా చూశారు అని ఆయన కాలంలో చాలా మంది సంఘ సంస్కర్తలు కేవలం సాంప్రదాయ మార్పులను మాత్రమే కోరుకున్నారు. కానీ పూలే అటువంటి మధ్యంతర మార్గాలను తిరస్కరించారు. బ్రాహ్మణవర్గం మతపరమైన మరియు సామాజిక వ్యవస్థపై తమ నియంత్రణను కలిగి ఉండటాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆయన సంస్కరణలు వాటిని నేరుగా సవాలు చేసే విధంగా ఉండేవి. పూలే రాసిన పుస్తకాలు, ప్రసంగాలు బ్రాహ్మణాధిపత్యాన్ని నాశనం చేయాలని స్పష్టంగా పేర్కొన్నాయి. 1873లో ఆయన స్థాపించిన సత్యశోధక సమాజ్ (సత్యాన్వేషణ సమాజం) అనే సంఘం, బ్రాహ్మణవాదాన్ని వ్యతిరేకిస్తూ, సమాజంలో సమానత్వాన్ని వ్యాప్తి చేయడానికి పాటుపడింది ఆయనే అని అన్నారు. పూలే కేవలం కుల వ్యతిరేకతను ప్రకటించడంలోనే ఆగిపోలేదు, సమానతా సమాజం కోసం మరో మార్గాన్ని సూచించారు. ఆయన భూలోక రాజ్యం అనే భావనను ప్రతిపాదించారు. ఇందులో, కుల ఆధిపత్యం పూర్తిగా తొలగిపోయి, సమానత్వం ప్రబలాలని ఆయన ఆకాంక్షించారు. తర్కశక్తిని, ఆర్థిక స్వావలంబనను, మహిళల హక్కులను ప్రోత్సహిస్తూ, సమాజాన్ని అభివృద్ధి చేయాలనే ఆశయం ఆయనకు ఉంది. కేవలం పాత వ్యవస్థను ధ్వంసం చేయడమే కాకుండా, కొత్త సమాజ నిర్మాణానికి ఆయన మార్గం చూపించారు అని అన్నారు. పూలే ఆలోచనలు భారతదేశ దళిత ఉద్యమంపై బలమైన ప్రభావాన్ని చూపాయి. ఆయన సిద్ధాంతాలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి నాయకులను ప్రేరేపించాయి. అంబేద్కర్ చేపట్టిన విద్యా ఉద్యమం, రాజకీయ చైతన్యం పెంపొందించే విధానాలు ఇవి అన్నీ పూలే చూపిన మార్గంలోనే సాగాయి. నేటికీ, పూలే సిద్ధాంతాలు కుల వివక్షను ఎదిరించేందుకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆయన చెప్పిన విధంగా, విద్య అనేది సమానత్వానికి మార్గాన్ని ఏర్పరచే శక్తివంతమైన ఆయుధం అని సుకుమార్ అన్నారు.

# వెంకటేశ్వరుని సేవలో సుప్రీంకోర్టుమాజీ ప్రధాన న్యాయమూర్తి దంపతులు

**ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రియల్ 11:** తెలంగాణ తిరపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని సుప్రీంకోర్టు మాజీన్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణదంపతులు దర్శించుకుని ప్రత్యేకపూజలునిర్వహించా రు.వారికి ఆలయసిబ్బంది,అర్చకులు దేవాలయ సాంప్రదాయం ప్రకారం స్వాగ తం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రములు,తీర్థ ప్రసాదములు అందించారు. మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ,ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు,వాసిరెడ్డి శివకుమారి స్వాగతం పలికారు. ఎల్వి రమణ మాట్లాడుతూ ఆలయనికి వస్తే ఎంతో ప్రశాంత వాతావరణం ఉండాలని, ఆలయ అధికారులు ఆలయ ప్రాంతంలో గ్రీనరీ ఉండేలా ఏర్పాటుచేస్తే భక్తులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వా హణాధికారి కొత్తూరు జగన్ మోహన్రావు, ధర్మకర్తఉప్పల శ్రీరామచంద్రమూర్తి,ఆలయ పర్యవేక్షకురాలుకె విజయకుమారి,ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,రాజీవ్ శర్మ,మురళీమోహన్ శర్మ,వేద పండితులు విజయకృష్ణ,సాయి అభిలాష్ శర్మ,గ్రామ స్తులు గొల్లపూడి వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.